పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 85 | వరంగల్ | గురువారం, 11 డిసెంబర్ 2025 | పేజీలు : 03

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ

- **సజావుగా ఎన్నికల నిర్వహణ**
- **ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, లింగాల ఘనపూర్, జాఫర్ ఘడ్, రఘునాథ్ పల్లి మండలాల్లో.. నేడు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఘన్పూర్ లోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. చిలుకూరు, రఘునాథ్ పల్లి జడ్పీ సెకండరి స్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి... పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ లతో మాట్లాడి విధులను క్షుణ్ణంగా వివరించారు. పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్వయంగా పరిశీలించి.. పోలింగ్ సిబ్బంది కి వడ్డించారు.

లింగాల ఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార మంగళవారం పరిశీలించారు.





ఎన్నికల నిర్వహణలో కీలక భాగమైన ఈ కేంద్రంలో పోలింగ్ పార్టీల బయలుదేరే కౌంటర్లు, సామగ్రి పంపిణీ ఏర్పాట్లు, రిసెప్షన్ డెస్కులు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.





# ఏకగ్రీవ సర్పంచికి ధ్రువీకరణ పత్రం అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** స్థానిక సంస్థల ఎన్నికలలో జనగామ జిల్లాలో మొట్ట మొదటి ఏకగ్రీవంగా పాలకుర్తి మండలం లోని గుడికుంట తండా ఎన్నికయింది. సర్పంచ్ గా ఎన్నికై రిటర్నింగ్ ఆఫీసర్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని బానోత్ జ్యోతి మహేందర్ నాయక్ అందుకున్నారు. వార్డు సభ్యులు కూడా ఎన్నికైన పత్రాలను అందుకున్నారు.



# తొర్రూరులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- **యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ప్రసంగాలతో ఉత్తేజం**
- **కాంగ్రెస్ జెండాలతో బారులు తీరిన జనం**
- **ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు**

3 లో




# గెలిపిస్తే.. ఐదేళ్లు సేవకుడిగా ఉంటాం..

- పాలకుర్తిలో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం
- ఇంటింటికి వెళ్లి ఓటేయాలని అభ్యర్థించిన విజయ నాగన్న గౌడ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. మంగళవారం బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థి కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో ఓటర్లను నేరుగా కలిసి ఓటేయాలని.. రానున్న ఐదేళ్లలో ఏమేం చేస్తామో చెప్పి మరీ అభ్యర్థించారు. బ్యాటు గుర్తుకు ఓటేస్తే రుణపడి ఉంటామని, సేవకుడిగా పని చేస్తామని తెలిపారు. అభ్యర్థి విజయతోపాటు భర్త నాగన్న గౌడ్ చిన్న పిల్లలను ఎత్తుకొని ఆడించారు. మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.






తొర్రూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బతుకమ్మను ఎత్తుకున్న దయాకర్ రావు

# బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రం సందర్శన

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్పూర్:** గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల సందర్భంగా చిల్పూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి సందర్శించారు. ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించి సమాలోచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేలా పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ వెంట ఉన్నారు.





# యూడీఐడీ సదరం క్యాంపు

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన వారు జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 12వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం12, 15, 16, 18, 19, 22వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 166ఉండగా, రెన్యూవల్70 ఉన్నాయని మొత్తంగా 236 మందికి అవకాశం ఉన్నదన్నారు.



# ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కళాకారుల బృందం సభ్యులు దర్దేపల్లిలో ప్రదర్శన చేపట్టారు. ఎలాంటి ప్రలోభాలకు ఆశపడకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సారథ్యంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ(డి పి ఆర్ ఓ) పల్లవి ఆధ్వర్యంలో కళా ప్రదర్శన చేపట్టామని సభ్యులు జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ తెలిపారు. బానోతు గణేష్, కారుపోతుల సోమయ్య, కెమిడీ కనకరాజు, అనపర్తి సప్న, పన్నీరు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో వినూత్న ప్రచారం

## గౌను గుర్తులు ధరించి ఇంటింటికి ప్రచారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థులు వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు. 2వ వార్డు అభ్యర్థిగా బండిపెల్లి ఆంజనేయులు, వ వార్డు అభ్యర్థిగా పడిశే అశోక్ ఇరువురు గౌను గుర్తు పెట్టకొని వినూత్న ప్రచారం చేస్తున్నారు. ఏకంగా గుర్తులను ధరించి ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. సర్పంచ్ గా బొడిగె ప్రదీప్ తో పాటు తనను గెలిపిస్తే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తొడ్పడు తామని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.









# జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- తొర్రూరు మండలంలో రోజంతా ప్రచారం
- యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ప్రసంగాలతో ఉత్తేజం
- కాంగ్రెస్ జెండాలతో బారులు తీరిన జనం
- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

**పాలకుర్తి వాణి, తొర్రూర్:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం మంగళవారం రోజంతా జోరుగా కొనసాగింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి దాదాపు అన్ని గ్రామాల్లోని ప్రచారం చేపట్టారు. ఆకట్టుకునే ప్రసంగాలతో అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రతిచోట నారీమణులకు జనం జేజేలు పలికారు. కాంగ్రెస్ జెండాలతో గ్రామాలు రెపరెపలాడాయి.
















Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341